# పారుపల్లి వారి

మూడు ముళ్ల బంధంతో ఏకమైన శ్రీకవిత, మోహ్నిష్

వేదమంత్రాలు, అగ్నిసాక్షిగా జరిగిన వివాహ మహోత్సవం

# పెళ్లిసందడి










- వేలాదిగా తరలివచ్చిన బంధువులు, స్నేహితులు
- సంగీత్ ఉత్సవంలో ప్రధానాకర్షణగా మెగాస్టార్ చిరంజీవి, అనూప్ రూబెన్స్
- కల్యాణాన్ని తిలకించేందుకు తరలివచ్చిన అతిరథ మహారథులు
- ఇలలో స్వర్గాన్ని తలపించిన శ్రీకవిత, మోహ్నిష్ పరిణయ వేడుక



తన ప్రాణాలే నీవని ధర్మేఛగా..తన మనసంతా నీదని అర్ధేఛగా... తన వలపంతా నీకని కామేఛగా.. అవధుల్లేని ప్రేమకై మోక్షేఛగా..మూడు ముళ్లతో ఏడడుగులతో.. వేలాది మంది అతిరథ మహారథులు కన్నార్పకుండా కల్యాణ తంతును వీక్షిస్తున్న వేళ అగ్నిసాక్షిగా ఆ దంపతులు ఇరువురూ ఒక్కటైన క్షణాలు మరచిపోలేని అనుభూతిని కలిగించాయి.. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక శుద్ధ త్రయోదశి బుధవారం పర్వదినాన(13-11-2024) రాత్రి గంటలు 9.21నిమిషాలకు రేవతి నక్షత్రయుక్త మిథున లగ్న పుష్కరాంశమందు.. అశేష జనుల హర్షధ్వానాల నడుమ  పెండ్లి పుస్తకంలో మరిచిపోలేని సంతకం చేసిన ఆ నవ దంపతులు మరు జన్మకు తొలి స్వాగతం పలికారు... శ్రీరస్తు శుభమస్తు అంటూ శ్రీకారం చుట్టుకున్న హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీమతి డా.మాధురి, శ్రీ ఉమానాథ్ యర్రా దంపతుల జ్యేష్ఠ పుత్రుడు మోహ్నిష్, వివిధ విద్యాసంస్థల అధినేతగా పేరుగాంచిన ఖమ్మం నగరానికి చెందిన శ్రీమతి పారుపల్లి విజయలక్ష్మి, శ్రీ పారుపల్లి ఉషాకిరణ్‌కుమార్ దంపతుల ఏకైక పుత్రిక శ్రీకవిత వివాహ వేడుక ఇల వైకుంఠంలా కనీవినీ ఎరుగని రీతిలో జరిగింది.

వనం నాగయ్య, కెరటం న్యూస్







**భూలోక స్వర్గంలా పరిణయ వేడుక....**

నెల రాజును..ఇల రాణిని కలిపింది కదా ఈ పరిణయ వేడుక అనేలా తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ గచ్చిబౌలిలోని 'అన్వయ కన్వెన్షన్' కల్యాణ వేదికగా పసిడి కాంతులతో, మిరుమిట్లు గొలిపే విద్యుత్ వెలుగుల్లో 'నభూతో నభ విష్యతి...' అనే రీతిలో సాగిన శ్రీకవిత, మోహ్నిష్ పరిణయ వేడుక చూడటానికి రెండు కండ్లూ చాలవా అన్నట్టుగా నయనానందంగా సాగింది. ఒక్క మాటలో చెప్పాలంటే మూడు ముళ్ల బంధంతో ఏకమైన శ్రీకవిత, మోహ్నిష్ నవ దంపతుల కల్యాణ మహోత్సవం 'అన్వయ కన్వెన్షన్' ప్రాంగణమంతా భూలోకంలో ఉన్నామా..? స్వర్గంలో ఉన్నామా..? అన్నట్టుగా మనసుదోచుకుంది. కల్యాణ గడియలు సమీపిస్తున్న తరుణంలో సాంప్రదాయ పద్ధతుల్లో మేళతాళాలతో, బంధుమిత్రుల అలుపెరగని నృత్యాలతో ముందు నడుస్తుండగా రోల్స్‌రాయల్స్ కారులో వరుడు, పూల పల్లకిపై వధువు పెళ్లి పందిరిలోకి తరలివచ్చిన నవ దంపతులను చూసిన ప్రతీ ఒక్కరూ మైమరచిపోయారు. వేదమంత్రాలు, అగ్నిసాక్షిగా జరిగిన వివాహ మహోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన బంధువులు, స్నేహితులతో 'అన్వయ కన్వెన్షన్ సెంటర్..' రంగు రంగుల పట్టు వస్త్రాలు అలంకరించుకున్న యువతీ యువకులు, బంధువుల సంబరాలతో సందడిగా మారింది.

**ప్రతీ వేడుక ఒక ప్రత్యేకమే...**

మోహ్నిష్, శ్రీకవిత వివాహ వేడుక ఇల వైకుంఠంలా కనీవినీ ఎరుగని రీతిలో జరిగింది. ఈ అపురూప కల్యాణ గడియలకు ముందు జరిగిన 'సంగీత్' కార్యక్రమం, మెహిందీ, మంగళస్నానాలు, ప్రధానమైన వివాహ ఘట్టం పూర్తిగా ఒక్కో వేడుక ఒక్కో రీతిలో అట్టహాసంగా నిర్వహించారు. కాగా సంగీత్ ఉత్సవంలో మెగాస్టార్ చిరంజీవి ప్రధానాకర్షణగా నిలిచారు. సంగీత ప్రపంచాన్ని తన మునివేళ్లతో శాసిస్తూ మరపురాని మ్యూజిక్ మాస్టర్‌గా ముద్రపడిన అనూప్ రూబెన్స్ మరో ఆకర్షణగా నిలిచారు. వేలాది మంది అతిథుల ఆనందాలు, నృత్యాల నడుమ సాగిన శ్రీకవిత, మోహ్నిష్ ల 'సంగీత్' వేడుక జరిగిన ప్రాంగణమంతా ఒక సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించింది. అనంతరం జరిగిన మెహిందీ వేడుక ఒక కొత్త బంగారులోకాన్ని గుర్తు చేశాయి. ఇక ప్రధాన ఘట్టమైన వివాహ క్షణాలు సమీపించిన తరుణంలో శ్రీసీతారాములు లాంటి ఆ దంపతుల కల్యాణాన్ని తిలకించేందుకు తరలివచ్చిన అతిరథ మహారథులతో ఇలలో స్వర్గాన్ని తలపించేలా శ్రీకవిత, మోహ్నిష్ పరిణయ వేడుక బంధు స్నేహితుల కుటుంబాల్లో అవధుల్లేని సంతోషాలను, ఎన్నటికీ చెరిగిపోని జ్ఞాపకాలను ప్రతి ఒక్కరి మదిలో పదిలం చేసింది.

**వేదమంత్రం అగ్ని సాక్ష్యం..**

శ్రీరస్తు, శుభమస్తు అంటూ శ్రీకారం చుట్టుకున్న శ్రీకవిత, మోహ్నిష్ దంపతుల పెండ్లి ఇల వైకుంఠమే మళ్లీ అన్నట్టుగా సాగింది. అందాల అపరంజి బొమ్మ శ్రీకవిత పడిసికాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతున్న బంగారు కల్యాణ మండపంలో సిగ్గుల మొగ్గైన శ్రీకవిత మెడలో సుగుణశీలిగా మోహ్నిష్ తాళి కట్టి అసలైన వేడుకను వేలాది మంది కరతాళ ధ్వనుల నడుమ ఇరువురూ ఒక్కటయ్యారు. వేదమంత్రంతో అగ్ని సాక్షిగా జరిగిన











ఈ మహా వేడుకలో పసుపు కుంకాలు, పంచ భూతాలు కొలువైన మండపాన బ్రహ్మముడి వేసి జతకలిసిన క్షణాలు అనిర్వచనీయమని చెప్పక తప్పదు. వేద పండితులు, పెద్దలు నిశ్చయించిన కల్యాణ గడియల్లో చూడముచ్చటగా జరిగింది.

**తరలివచ్చిన మహామహులు...**

కన్నుల పండువగా మహా వేడుకలా జరిగిన ఈ కల్యాణ ఘట్టాన్ని చూసి ఆనందించి, దీవెనలు అందించేందుకు గాను జరిగిన ఈ మహా వేడుకకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు హాజరై కొత్త దంపతులను అక్షింతలతో ఆశీర్వదించారు. కల్యాణ తంతులో భాగంగా జరిగిన సంగీత్ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, సంగీత దర్శకులు అనూప్ రూబెన్స్ సహా పలువురు సినీ పరిశ్రమ, రాజకీయ ప్రముఖులు హాజరుకాగా, కల్యాణానికి పద్మశ్రీ బ్రహ్మానందం, సాయికుమార్, తదితరులు హాజరయ్యారు. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, ఎంపీ, బీఆర్ఎస్ రాజ్యసభ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఆయన సతీమణి విజయలక్ష్మి, ఎంపీ తనయుడు నిఖిల్‌చంద్ర, కోడలు అనీల, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, మాజీ మంత్రులు జగదీష్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌కుమార్, కే.శ్రీనివాసగౌడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, బాల్క సుమన్, కొండబాల





కోటేశ్వరరావు, ఆర్జేసీ కృష్ణ, నామ సోదరుడు నామ కృష్ణయ్య దంపతులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు పుసులూరి నరేందర్, యూనివర్సిటీల మాజీ వైస్ ఛాన్స్‌లర్లు డి ఎన్ రెడ్డి, దామోదర్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ అలీ సాబ్ హుస్సేన్, వివేకానంద విద్యాసంస్థల చైర్మన్ చౌదరి, మదర్ తెరిసా విద్యాసంస్థల అధినేత హరికృష్ణ, మాజీ మంత్రి వైసిపి నేత అవంతి శ్రీనివాస్, తెలుగు వన్ ఛానల్ అధినేత రవిశంకర్, మాజీ జడ్పిటిసి చావా రామకృష్ణ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేటర్లు పైడిపల్లి సత్యనారాయణ, చావ నారాయణరావు, నోవా విద్య సంస్థల అధినేత కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ మాజీ ఓఎస్డి రాజశేఖర్ రెడ్డి, వైసీపీ మాజీ ఎంపీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు, త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల అధినేతలు కోటేశ్వరరావు, వీరేంద్ర చౌదరి, భరత్ కాలేజి అధినేత వేణుగోపాల్ రెడ్డి, సిద్ధార్థ కాలేజీ అధినేత గుర్రం నాగయ్య, శ్రీ దత్త కాలేజి అధినేత పాండురంగా రెడ్డి, వై సీ పీ నేత వరప్రసాద్ రెడ్డి, ఖమ్మం డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ప్రముఖ అంతర్జాతీయ మిమిక్రీ కళాకారుడు మల్లం రమేష్, మాజీ ఎంపీ దగ్గుపాటి వెంకటేశ్వరావు, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బండి రమేష్, బండి పద్మ, సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు, ప్రముఖ వైద్యులు డా. యలమంచిలి రవీంద్రనాథ్, డా.యలమంచిలి రామకోటేశ్వరరావు, డా.కావ్యచంద్ యాలముడి, ఆంధ్రజ్యోతి దినపత్రిక ఖమ్మం జిల్లా సీనియర్ మేనేజర్ తాళ్లూరి పుల్లారావు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు పీవీ శ్రీనివాస్, ఆకుతోట ఆదినారాయణ, వనం నాగయ్య, పద్మజా యాడ్స్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



